డెత్ రోడ్లు

ప్రాణాలను బలిగొంటున్న అతివేగం


ఫిలింనగర్ చౌరస్తాలో అడ్డదిడ్డంగా వాహనాలు

"2023 జనవరి 2న ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు అతి వేగంగా కారు నడుపుతూ బంజారాహిల్స్ రోడ్డు నంబరు.2కు రాగానే వంపులు తిరిగిన రోడ్డు అర్థం కాలేదు. దీంతో కారు అదుపు తప్పి రోడ్డుకు ఓ వైపు నిలబడి ఉన్న ఇద్దరు పాదచారులను ఢీకొట్టి మరో మూడు వాహనాలను ఢీకొట్టింది. ఈ దాటికి ఇద్దరు పాదచారులు అల్లంత దూరం ఎగిరి పడి అక్కడికక్కడే మృతిచెందారు. అంతకు ముందు ఇదే స్పాట్‌లో సుమారు ఎనిమిది మంది మృతిచెందారు"

"2024 జనవరి 24న ఐదుగురు స్నేహితుల్లో ఒకరికి ఉద్యోగం వచ్చింది. తాను పనిచేస్తున్న కార్యాలయాన్ని చూపించి బిర్యానీ తిని వచ్చేందుకు సికింద్రాబాద్ నుంచి మాదాపూర్‌కు కారులో వచ్చారు. కారు నడుపుతున్న యువకుడు మద్యం తాగుతూ డ్రైవింగ్ చేశాడు. జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 10/36 చౌరస్తా వద్దకు రాగానే ఎదురుగా వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి వెళ్లిపోయాడు. ఈ ఘటనలో స్టార్ హోటల్‌లో పని చేసే బౌన్సర్ అక్కడికక్కడే మృతిచెందాడు. అతడికి ఆరు నెలలు కుమారుడు ఉన్నాడు. ఇందులో మద్యం తాగిన యువకుడిది తప్పే అయినప్పటికీ ఇక్కడ రోడ్డు అర్థం కాకుండా ఉండడం వల్ల పలుమార్లు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.."

● డిజైన్ లోపమే ప్రమాదాలకు కారణం

బంజారాహిల్స్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): వంకర్లు తిరిగే రోడ్లు మృత్యుకుహరాలుగా మారాయి. రోడ్డు నిర్మాణంలో డిజైన్ లోపం ప్రమాదాలకు దారి తీస్తోంది. ఎంతో భవిష్యత్ ఉన్న యువత ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. కన్న వారికి కన్నీళ్లే మిగులుతున్నాయి. నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీహిల్స్‌కు వెళ్లే దారిలో పంజాగుట్ట శ్మశానవాటిక, ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి నుంచి పంజాగుట్ట దారిలో షేక్‌పేట మండల కార్యాలయం దాటిన తర్వాత ఏటవాలుగా వచ్చే మలుపులు, మాదాపూర్ నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నెంబరు 36/10 పెద్దమ్మ తల్లి చౌరస్తా డేంజర్ జోన్‌లుగా మారాయి.

అర్థంకాని రోడ్లు..

కేబీఆర్ పార్కు నుంచి నాగార్జునసర్కిల్‌కు వెళ్లే రోడ్డు డేంజర్ బెల్స్ మోగిస్తుంది. షేక్‌పేట మండల కార్యాలయం దాటగానే రోడ్డు ఏటవాలుగా కిందకు దిగడంతో పాటు మలుపు తిరుగుతుంది. ఈ రోడ్డు గురించి డ్రైవర్లకు సరైన అవగాహన లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నట్టు గతంలో నిర్ధారణ అయింది.

బీటెక్ విద్యార్థుల ప్రమాదానికి ఇది ఓ కారణమని అధికారులు అంచనా వేశారు. ఇందుకోసం గ్రీన్‌మాస్క్ ఎదురుగా ఉన్న రోడ్డును కాస్త వెడల్పు చేశారు. ఇది మరిన్ని సమస్యలను సృష్టిస్తుంది. మలుపు ఉండడంతో రోడ్డు ఒక్కసారిగా కిందకు దిగుతుండటం వల్ల కూడా సమస్యలు వస్తున్నాయి. గతంలో ముఖ్యమంత్రి కాన్వాయ్ కూడా ఈ దారిలో వెళ్లే సమయంలో డ్రైవర్ పలుమార్లు ఇబ్బంది పడడంతో ఈ విషయాన్ని ట్రాఫిక్ పోలీసుల దృష్టికి తీసుకెళ్లాడు. పోలీసులు కనీసం మలుపునకు సంబంధించిన సూచిక బోర్డు కూడా ఏర్పాటు చేయలేకపోయారు. మిగతా రోడ్లు అంతే.. నాగార్జునసర్కిల్ వద్ద కూడా ఇదే పరిస్థితి. ఇక్కడ ఒకేసారి పెద్ద రోడ్డు కాస్త చిన్నగా అవడంతో వాహనాలకు బ్రేకులు పడుతున్నారు. వేగంగా వచ్చే వాహనాలు ఇక్కడకు వచ్చేసరికి అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టేస్తున్నాయి. మాదాపూర్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టుకు వెళ్లే వాహనాలు రోడ్డు నంబరు 36/10 చౌరస్తా నుంచి వెళ్లాలి. అయితే, ఒక్కసారి మలుపు తిరిగిన రోడ్డు కాస్త ఏటవాలుగా ఉండడంతో వేగంగా వచ్చే కొందరు వాహనదారులు కాస్త తికమకపడుతున్నారు. అనుభవం లేని డ్రైవర్ నడిపితే ప్రమాదాలు జరుగుతున్నాయి.


బంజారాహిల్స్‌లో డివైడర్‌ను ఢీకొట్టిన కారు (ఫైల్)

అతివేగం సమస్యే..

హిల్స్ రోడ్లు విశాలంగా ఉండడంతో కొంత మంది కుర్రకారు తాగిన మైకంలో డ్రైవింగ్ చేస్తుండడం వల్లే మెజారిటీ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. పాశ్చాత్య ధోరణి అయిన పబ్ సంస్కృతి ఇక్కడ అధికం. వారాంతాల్లో మద్యం మత్తులో కొంతమంది కారు నడిపి ఇతరుల మరణానికి కారణం అవుతున్నారు. మరణాలతోపాటు ప్రమాదాల్లో గాయపడ్డ వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. జూబ్లీహిల్స్ రోడ్డునంబర్.45లో మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు ప్రయాణిస్తున్న కారు ఢీకొనడం వల్ల రోడ్డు దాటుతున్న మహిళ చేతిలో నుంచి పసి బాలుడు కిందపడి మరణించాడు. ఈ ఘటనలో డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అంతేకాదు, హిల్స్ రోడ్లపై కార్లు బోల్తా పడడం, డివైడర్లను ఢీకొట్టడం తరచూ చోటు చేసుకుంటున్నాయి. ఇవన్నీ అతివేగం వల్లే జరుగుతున్నాయని పోలీసుల విచారణలో తేలింది.

మజర్‌హుస్సేన్‌కు ఇంటర్నేషనల్ పీస్ అవార్డు


అవార్డును అందుకుంటున్న మజర్ హుస్సేన్

హైదరాబాద్ సిటీ, మార్చి12 (ఆంధ్రజ్యోతి): కన్ఫెడరేషన్ ఆఫ్ వలంటరీ అసోసియేషన్(కొవ) స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు మజర్ హుస్సేన్‌కు 'మజ కౌనె ఇంటర్నేషనల్ పీస్ అవార్డు -2024'ను స్విట్జర్లాండ్‌కు చెందిన 'సెంటర్ ఫర్ సోఫియో కల్చరల్ ఇంటర్నేషన్ ఎ నాట్ ఫర్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్'(సీఈఎస్‌సీఐ) మధురైలో మంగళవారం ప్రదానం చేసింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి మార్గరెట్ హ్యాజెన్‌టోబ్లర్ ప్రశంసాపత్రాన్ని అవార్డు గ్రహీతకు అందజేశారు. మూడు దశాబ్దాలుగా హింస, మతకలహాల వంటి సమస్యలకు వ్యతిరేకంగా మజర్ చేస్తోన్న సేవలకు గుర్తింపుగా ఆయన్ను ఈ అవార్డుతో సత్కరించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సీఈఎస్‌సీఐ భారత అధ్యక్షుడు, మధ్యప్రదేశ్ మాజీ చీఫ్ సెక్రెటరీ ఎస్‌సీ బెహర్‌తో పాటు పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

డాక్టర్ చిన్నారెడ్డి రైతు పక్షపాతి

● మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు


చిన్నారెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న మంత్రి తుమ్మల, సంఘం నాయకులు

రాజేంద్రనగర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా నియమితులైన డాక్టర్ చిన్నారెడ్డిని మంగళవారం రాజేంద్రనగర్‌లోని జాతీయ వరి పరిశోధనా సంస్థ(ఐఐఆర్‌ఆర్)లో రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ నలభై సంవత్సరాలుగా రాజకీయ జీవితంలో ఉన్న చిన్నారెడ్డి రైతు పక్షపాతి అని అన్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా ఆయన ఎప్పుడూ రైతులకోసం మాట్లాడే వ్యక్తి అని గుర్తు చేశారు. గత శాసనసభ ఎన్నికలలో చిన్నారెడ్డి వనపర్తి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచి ఉంటే ఆయనే వ్యవసాయశాఖ మంత్రి అయ్యి ఉండేవారన్నారు. వ్యవసాయ రంగంపై అపూర్వ అనుభవం ఉన్న చిన్నారెడ్డి ఆలోచనలను తీసుకుని ముందుకు సాగుతానని తుమ్మల అన్నారు. ప్రభుత్వానికి పేరు వచ్చేలా వ్యవసాయశాఖ అధికారులు పనులు చేయాలని సూచించారు. అంతకుముందు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును డాక్టర్ చిన్నారెడ్డి భారీ గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, ఐఐఆర్‌ఆర్ డైరెక్టర్ డాక్టర్ మీనాక్షీ రామన్ సుందరం, రాష్ట్ర వ్యవసాయశాఖాధికారుల సంఘం చైర్మన్ డాక్టర్ వైద్యనాథ్, అధ్యక్షుడు కృపాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ విద్యాసాగర్, రిటైర్డ్ డీన్ డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి


అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

హైదరాబాద్ సిటీ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 15, 16 తేదీల్లో నగరంలో పర్యటిస్తున్నందున ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులకు సూచించారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్రపతి నిలయంలో పోలీస్, ఆర్‌అండ్‌బీ, ఫైర్, ఎనర్జీ, బీఎస్‌ఎన్‌ఎల్, ఐటీ, పీఆర్‌అండ్ ఆర్‌డీ, కంటోన్మెంట్ అధికారులతో నిర్వహించిన కోఆర్డినేషన్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు సీఈఓ, ఆర్‌అండ్‌బీ ఈఈ శ్రీనివాసరావు, డీఎంహెచ్‌ఓ వెంకటి, ఏసీపీ వీవీఎస్ రామలింగరాజు, అగ్నిమాపక శాఖ అధికారి మధుసూదన్‌రావు, అటవీశాఖ అధికారి జ్యోతి, ఆర్డీఓ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి


ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు

పంజాగుట్ట, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ పరికరాలను ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం యూసుఫ్‌గూడలోని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.సునీత, పి.జయలక్ష్మీ మాట్లాడుతూ 24 రోజుల సమ్మె హామీలు అమలు చేయాలని, ఒకపూట బడితోపాటు మే నెలంతా టీచర్లు, హెల్పర్లకు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం నిర్వహించిన సమీక్షలో అంగన్‌వాడీల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ విధానాన్ని ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పేద ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను అవినీతిపరులని ఆరోపించడం అన్యాయమని, ఈ నిర్ణయాన్ని సీఎం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారుల నుంచి స్పష్టమైన హామీ రాకపోవడంతో మైత్రివనం సిగ్నల్ వరకు ర్యాలీ నిర్వహించి, బైఠాయించారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి.కవిత, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మీ, మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సునీత, శోభ, సీఐటీయూ నాయకులు ఆందోళనలో పాల్గొన్నారు.

అధిక అనస్తీషియాతో ల్యాబ్ టెక్నీషియన్ ఆత్మహత్య


రామునాయక్ (ఫైల్)

అల్వాల్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పదస్థితిలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ మృతిచెందాడు. అధికమొత్తంలో అనస్తీషియా (రోగికి ఇచ్చే మత్తుమందు) తీసుకోవడం వల్లే చనిపోయినట్టు తెలుస్తున్నది. ఈ సంఘటన మంగళవారం అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అల్వాల్ ఎస్‌హెచ్‌ఓ రాహుల్‌దేవ్ తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట్, బ్రాహ్మణపల్లికి చెందిన ఛత్రూనాయక్ కుమారుడు రామునాయక్ (27) గ్రేటర్ పరిధిలోని అల్వాల్‌లో ఉంటున్నాడు. స్థానికంగా ఓ ప్రైవేటు ఆస్పత్రిలో గత పదేళ్లుగా అనస్తీషియా ఇచ్చే డాక్టర్ వద్ద సహాయకుడిగా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి తండ్రితో మాట్లాడిన రామునాయక్ ఆస్పత్రిలో విధులకు హాజరవుతున్నట్లు తెలిపాడు. అయితే, మంగళవారం ఉదయం ఆస్పత్రిలోని ఐసీయూలో బెడ్‌పై అనుమానాస్పదస్థితిలో మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. రామునాయక్ చేతికి అనస్తీషియా ఇంజక్షన్ తీసుకుంటున్న ఆధారం గల సీసీ ఫుటేజీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎక్కువ మొత్తంలో అనస్తీషియా తీసుకున్నందునే రామునాయక్ మరణించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

యాజమాన్యం ఒత్తిడి వల్లేనంటూ ఫిర్యాదు

ఆస్పత్రిలో పదేళ్లుగా పనిచేస్తున్న రామునాయక్‌కు యజమాన్యం నిత్యం నైట్ డ్యూటీలనే వేస్తూ మానసిక ఒత్తిడికి గురిచేసిందని అతని సోదరి పార్వతి ఆరోపించారు. ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ ఇవ్వాలని గత మూడేళ్లుగా కోరుతున్నా ఆస్పత్రి యాజమాన్యం ఇవ్వకుండా అతన్ని వేధించిందని ఆమె మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. నెలరోజుల క్రితం ఆస్పత్రిలోనే అనస్తీషియా డోస్ తీసుకున్నప్పటికీ యాజమాన్యం తమకు సమాచారం ఇవ్వలేదన్నారు. రామునాయక్ మృతికి ఆస్పత్రి యాజమాన్య వైఖరే కారణమని ఆరోపిస్తూ కుటుంబసభ్యులతో కలిసి ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలి : మాగంటి


జిమ్ చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి

బంజారాహిల్స్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ఉదయం వ్యాయామం చేయాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సూచించారు. ఇంజనీర్స్ కాలనీలో రూ.3.50 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్ల కారణంగా శరీర నిర్మాణంలో తేడా వస్తుండడంతో యుక్త వయసులోనే కొందరు జబ్బుల బారిన పడడం బాధాకరమని పేర్కొన్నారు. నిరుపయోగంగా ఉన్న పార్కుల్లో వాకింగ్ చేసేందుకు అనుకూలంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్, బీఆర్ఎస్ నాయకుడు వనం శ్రీనివాస్‌యాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

సెక్టోరియల్, పోలీస్ అధికారులకు శిక్షణ

ఖైరతాబాద్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, ఈ విషయమై సెక్టోరియల్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖాడే సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఖైరతాబాద్ అసెంబ్లీ సెక్టోరియల్ అధికారులు, పలు సెక్టార్ల పోలీసు అధికారులకు మంగళవారం ఖైరతాబాద్ జోనల్ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా హేమంత్ మాట్లాడుతూ ఆయా సెక్టార్లలోని పోలింగ్ బూత్‌లకు సమయానికి అన్ని పంపించే బాధ్యత సెక్టార్ అధికారులదేనన్నారు. ఆయా సెక్టార్లలోని పోలింగ్ కేంద్రాల మ్యాప్‌లను తయారు చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని ఒక వీవీపీ బృందం, రెండు వీఎస్‌టీ, 6 ఎఫ్‌ఎస్‌టీ, 6 ఎస్‌ఎస్‌టీ బృందాలను అప్రమత్తం చేసి ఎన్నికల్లో డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలకు ఆస్కారం లేకుండా తనిఖీలు చేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సర్కిల్-18 ఉపకమిషనర్ ప్రశాంతి, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

చదువు ద్వారానే ప్రశ్నించేతత్వం : డాక్టర్ జయలత


పోస్కో యాక్ట్ తెలుగు అనువాద పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎన్‌జే కేన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ జయలత, తదితరులు

ఖైరతాబాద్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): చదువు ద్వారానే మహిళలకు నాయకత్వ లక్షణాలు, ప్రశ్నించేతత్వం అలవడుతాయని ఎంఎన్‌జే కేన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ జయలత అన్నారు. దళిత స్త్రీశక్తి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సైఫాబాద్ స్మార్ట్ కాంప్లెక్స్‌లోని డాక్టర్ అంబేడ్కర్ రీసోర్స్ సెంటర్‌లో 'మహిళా సాధికారత-దేశానికి ప్రగతి' అనే అంశంపై సదస్సు జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన జయలత మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపరని, అదే అనేక అనర్థాలకు దారితీస్తుందని అన్నారు. దళిత స్త్రీ శక్తి నిర్వాహకురాలు గెడ్డం ఝాన్సీ మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా మహిళా విద్యలో మార్పు వచ్చినా, ఆర్థికరంగంలో వారి పాత్ర చాలా తక్కువగా ఉన్నదని అభిప్రాయపడ్డారు. అంబేడ్కర్ విశ్వవిద్యాలయం అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ పుష్పాచక్రపాణి మాట్లాడుతూ దేశం ప్రగతి పథంలోకి వెళ్లాలంటే మహిళా సాధికారత అవసరమన్నారు. మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే చర్యలు ఏమి జరిగినా, వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పోస్కో యాక్ట్‌పై తెలుగు అనువాద పుస్తకాన్ని సభలో ఆవిష్కరించి అందరికీ అందజేశారు. సదస్సులో సైంటిస్ట్ ఉషాసీతాలక్ష్మి, ట్రాన్స్‌కో డీఈ మాణిక్యం, పద్మాకర్, శోభ, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కంభంపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో అవార్డులు


సాంస్కృతికరత్న, వైద్యరత్న అవార్డులు అందుకున్న డాక్టర్ వంశీరామరాజు, డాక్టర్ సతీష్‌రెడ్డి

పంజాగుట్ట, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ కంభంపాటి స్వయంప్రకాష్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో డాక్టర్ కంభంపాటి స్వయంప్రకాష్ 62వ జయంతి సందర్భంగా వివిధ రంగాల్లో విశేష సేవలందించిన పలువురికి అవార్డులు అందజేశారు. డాక్టర్ వంశీరామరాజుకు సాంస్కృతిక సేవా రత్న అవార్డును, దివ్యాంగుల పాఠశాలకు రూ.25 వేలు, ఆర్థోపెడిక్ ఆంకాలజిస్ట్ డాక్టర్ జి.సతీష్‌రెడ్డికి వైద్యరత్న అవార్డు అందజేశారు. డాక్టర్ కంభంపాటి ఆయుర్వేద వైద్యంలో 'రస శాస్త్రం'పై తన ప్రవృత్తికి ప్రసిద్ధి చెందడంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం ఆ సబ్జెక్ట్‌లో టాపర్లు డాక్టర్ హాసిని, అక్షితారెడ్డిలకు మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనసూయ, ట్రస్ట్ చైర్‌పర్సన్ కె.రామలక్ష్మీ, ట్రస్టీలు డా.కె.శ్రీనివాస్, డా.సంహిత, డాక్టర్ లలిత, డాక్టర్ రఘు, శేషాచలశర్మ పాల్గొన్నారు.

ఉరేసి చంపండి.. మా స్థలాలు మాకివ్వండి

● సాయిప్రియ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు బాధితుల డిమాండ్

పంజాగుట్ట, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): 'మీకు పైసలు కావాలంటే మా అవయవాలు ఇస్తాం, అమ్ముకోండి.. ఉరేసి చంపండి.. మా స్థలాలు మాకివ్వండి' అని సాయిప్రియ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు బాధితులు వేడుకున్నారు. రోజురోజుకూ అధికార పార్టీ నాయకుల అవినీతి, అరాచకాలు పెరిగిపోతున్నాయని తమను కాపాడాలని వారు సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మెడకు ఉరి తాళ్లు వేసుకుని.. తమను ఉరితీయండి అంటూ బాధితులు నినాదాలు చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సాయిప్రియ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు బాధితులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. అసోసియేషన్ ముఖ్య సలహాదారు నారగోని ప్రవీణ్ కుమార్, అధ్యక్షుడు సీహెచ్.మహేందర్, ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్, కోశాధికారి ఎస్.సంజీవరావు, లక్ష్మీ, ఊర్మిళ, తదితరులు మాట్లాడారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, పీర్జాదిగూడ మున్సిపాలిటీ, మేడిపల్లి మండలం, పర్వతాపూర్ గ్రామం సాలార్‌జంగ్ కంచెలో సర్వేనెంబర్ 10,11లలో 362 ఎకరాల భూమి ఉందని, 1986లోనే భూమి పట్టాదారులు అమ్ముకున్నారని తెలిపారు. భూమిని కొనుగోలు చేసిన వారు ప్లాట్లుగా విభజించి విక్రయించగా 1994 నుంచి 2002 మధ్యకాలంలో 350 మంది పేదలం నెలకు రూ.500 కట్టి వాయిదా పద్ధతిలో కొనుగోలు చేసి, సాయిప్రియ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని సంబంధిత శాఖల అనుమతులతో గృహాలు నిర్మించుకొని, విద్యుత్, నీటి బిల్లులు సైతం చెల్లిస్తున్నామని తెలిపారు. కాగా, సదరు స్థలంపై కన్నేసిన కొంతమంది స్థానిక నేతలు, రెవెన్యూ అధికారులు ఆ స్థలం ప్రభుత్వానిదని చెప్పి తమకు అన్యాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఇబ్బంది పెట్టగా పోరాడామని, అప్పుడు ప్రభుత్వం జీవో 118 తెచ్చిందని అన్నారు. ఈ జీవో కింద దరఖాస్తు కూడా చేసుకున్నామని, ప్రస్తుతం అవి పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవల తమ ఇళ్లను, ప్రహరీలను కూల్చివేశారన్నారు. ఏళ్ల తరబడి న్యాయం కోసం పోరాటం చేస్తున్నామన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సాక్షాత్తు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం తమ పోరాటానికి మద్దతు పలికిన విషయాన్ని గుర్తు చేశారు. పెద్దలు చేసిన తప్పుకు పేదలను బలి చేస్తారా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో పలువురు బాధితులు పాల్గొన్నారు


మెడకు ఉరి తాళ్లు వేసుకుని, ప్లకార్డులు ప్రదర్శిస్తున్న బాధితులు


చర్మ సంబంధిత సమస్యలకు ఔషధాలు అందించడంతోపాటు సౌందర్య ఉత్పత్తులను అందించే కాస్డెర్మా సంస్థ తమ సెంటర్‌ను బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసింది. సినీనటి లక్ష్మీ మంచు ప్రత్యేకంగా విచ్చేసి ఈ సెంటర్‌ను ప్రారంభించారు. బ్యూటీ, వెల్‌నెస్ రంగంలో నిపుణులను తీర్చిదిద్దేందుకు విద్యను సైతం అందిస్తామని నిర్వాహకురాలు సంగీత తెలిపారు.

అవసరమైన చోట కొత్త పైపులైన్లు

● కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

బంజారాహిల్స్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో తలెత్తే సమస్యలను అధిగమించేందుకు అవసరమైన చోట కొత్త పైప్‌లైన్లు నిర్మిస్తున్నట్టు వెంకటేశ్వరనగర్‌కాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి తెలిపారు. బంజారాహిల్స్ నందినగర్‌లోని చిల్లా లైన్‌లో రూ.9.60 లక్షల నిధులతో చేపట్టిన తాగునీటి పైప్‌లైన్ పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. అనంతరం స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కవితారెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తున్నట్టు తెలిపారు.


ఆనందనగర్ కాలనీ నూతన కార్యవర్గం

ఆనందనగర్ కాలనీ నూతన కార్యవర్గం

ఎర్రగడ్డ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ డివిజన్ ఆనందనగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని అధ్యక్షుడు ఎస్‌ఎస్‌కే పెగడ ఆకాష్ మంగళవారం ప్రకటించారు. సంక్షేమ సంఘం చైర్మన్‌లుగా డాక్టర్ ఎస్‌ఎస్‌కే రాజు, కె.నటరాజ్, బాలేశ్వర్, సలహాదారులుగా మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములు నాయక్, కిరణ్ కుమార్, జగన్మోహన్‌సింగ్, వైస్ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి.శ్రీనివాస్, కోశాధికారిగా వెంకటేశ్వర్‌రావును నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తమ వంతు ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.

యువతి సెల్‌ఫోన్ చోరీ

యూసుఫ్‌గూడ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఆటో కోసం వేచి చూస్తున్న యువతి చేతిలోని సెల్‌ఫోన్‌ను ద్విచక్రవాహనంపై వచ్చిన దుండగులు తస్కరించారు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కార్మికనగర్‌కు చెందిన ఎస్.నందీశ్వరి ఇంటర్ చదువుతుంది. ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5.30గంటల సమయంలో తన స్నేహితురాలి ఇంటికి వెళ్లేందుకు కార్మికనగర్ ఆటోస్టాండ్ వద్ద ఆటో కోసం ఎదురుచూస్తుంది. ఇంతలో గుర్తు తెలియని ఇద్దరు అగంతకులు ద్విచక్రవాహనంపై వేగంగా వచ్చి ఆ యువతి చేతిలోని సెల్‌ఫోన్ లాక్కుని పారిపోయారు. నందీశ్వరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఐఫోన్ అమ్ముతామని ఆన్‌లైన్ మోసం

యూసుఫ్‌గూడ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఐఫోన్ తక్కువ ధరకు అమ్ముతామని ఇన్‌స్టాగ్రామ్‌లో మెసేజ్ పెట్టి ఆన్‌లైన్ మోసానికి పాల్పడిన సంఘటనపై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యూసుఫ్‌గూడ యాదగిరినగర్‌కు చెందిన డి.కరుణాకర్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఐ ఫోన్ తక్కువ ధరకు అమ్ముతామనే మెసేజ్ చూసి నమ్మాడు. అనంతరం వారితో సంప్రదింపులు జరిపారు. వారు రూ.5వేలు మొదటి విడతగా చెల్లించి బుక్ చేసుకోమని చెప్పడంతో 31-1-2024న ఐదు వేలు ఫోన్ పే చేశాడు. అనంతరం నీ ఐఫోన్ బుక్ అయింది మిగిలిన రూ.9 వేలు పంపాలని చెప్పగా ఫోన్ పే చేశాడు. అనంతరం వారు అతడి ఇన్‌స్టాగ్రామ్‌ను బ్లాక్ చేశారు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన కరుణాకర్ 1-2-2024న సైబర్ క్రైమ్ విభాగానికి ఫిర్యాదు చేశాడు. మధురానగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటి ఎదుట గోల చేయవద్దన్నందుకు దాడి

యూసుఫ్‌గూడ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి ఇంటి ఎదుట గోల చేస్తుండగా వద్దని చెప్పిన వ్యక్తిపై దాడి జరిగింది. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కార్మికనగర్‌లో నివసించే మహ్మద్ మోసిన్ ఇంటీరియర్ కాంట్రాక్టర్. ఈ నెల 11వ తేదీ రాత్రి నవీన్, మల్లేష్‌లు మద్యం తాగి ఇంటి ఎదుట దుర్భాషలాడుకుంటున్నారు. బయటకు వచ్చిన మోసిన్ గోల చేయకండి అని చెప్పడంతో వారు దాడి చేసి గాయపరిచారు. దీంతో మోసిన్ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

యాసిన్ మృతి బాధాకరం

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



యాసిన్ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

రాంగోపాల్‌పేట్, మార్చి 12 (ఆంధ్ర జ్యోతి: సీనియర్ బీఆర్ఎస్ మైనారిటీ నాయకుడు యాసిన్ మృతి బాధాకరమని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రాంగోపాల్‌పేట్ డివిజన్ నల్లగుట్టకు చెందిన డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు యాసిన్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలిసిన ఎమ్మెల్యే మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి యాసిన్ పార్థివ దేహం వద్ద నివాళులర్పించి దివంగత యాసిన్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అతెల్లి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు అరుణ్‌భట్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.



జామై ఉస్మానియాలో మహిళలతో టీపీసీసీ కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్

మహిళాశక్తి సదస్సుకు తరలివెళ్లిన మహిళలు

బౌద్ధనగర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తలపెట్టిన మహిళాశక్తి సదస్సుకు సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్‌ల నుంచి మహిళలు తరలివెళ్లారు. రెండు డివిజన్‌లకు 16 ఆర్టీసీ బస్సులను ప్రత్యేకంగా మహిళ కోసం ఏర్పాటుచేశారు. జామైఉస్మానియా, బౌద్ధనగర్, వారాసిగూడ, నామాలగుండు, శ్రీదేవి నర్సింగ్‌హోమ్, టీఆర్‌టీ కాలనీ, సీతాఫల్‌మండి, చిలకలగూడలో ప్రత్యేక కూడళ్ల వద్ద ఏర్పాటుచేసిన బస్సుల్లో మహిళలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. టీపీసీసీ కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్ జెండాను ఊపి బస్సులను ప్రారంభించారు.



అయోధ్య మందిర నమూనాలను అందజేస్తున్న మర్రి పురూరవ రెడ్డి

ఇంటింటికీ బహుమతిగా అయోధ్య మందిరం నమూనా

పద్మారావునగర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): బీజేపీ బన్సీలాల్‌పేట్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం న్యూబోయగూడ జయనగర్ కాలనీలోని ప్రజలకు చెక్కతో సుందరంగా తీర్చిదిద్దిన అయోధ్య మందిర నమూనాలను బీజేపీ యువమోర్చా నాయకుడు మర్రి పురూరవరెడ్డి అందజేశారు. మందిర నమూనాలను అందుకొన్న ప్రజలు సంతోషం వ్యక్తంచేశారు. గుంటి సత్యనారాయణ, ప్రవీణ్, పార్థి రమేశ్, కుమార్, కిరీట, మంచాల గోపి, నరేశ్, వంశీలు పాల్గొన్నారు.

యువతి సెల్‌ఫోన్ చోరీ

యూసుఫ్‌గూడ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఆటో కోసం వేచి చూస్తున్న యువతి చేతిలోని సెల్‌ఫోన్‌ను ద్విచక్రవాహనంపై వచ్చిన దుండగులు తస్కరించారు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కార్మికనగర్‌కు చెందిన ఎస్.నందీశ్వరి ఇంటర్ చదువుతుంది. ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5.30గంటల సమయంలో తన స్నేహితురాలి ఇంటికి వెళ్లేందుకు కార్మికనగర్ ఆటోస్టాండ్ వద్ద ఆటో కోసం ఎదురుచూస్తుంది. ఇంతలో గుర్తు తెలియని ఇద్దరు అగంతకులు ద్విచక్రవాహనంపై వేగంగా వచ్చి ఆ యువతి చేతిలోని సెల్‌ఫోన్ లాక్కుని పారిపోయారు. నందీశ్వరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పోక్సో యాక్ట్ తెలుగు అనువాద పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎన్‌జే కేన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ జయలత

చదువు ద్వారానే ప్రశ్నించేతత్వం

● డాక్టర్ జయలత

ఖైరతాబాద్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): చదువు ద్వారానే మహిళలకు నాయకత్వ లక్షణాలు, ప్రశ్నించేతత్వం అలవడుతాయని ఎంఎన్‌జే కేన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ జయలత అన్నారు. దళిత స్త్రీశక్తి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సైఫాబాద్ స్కామాట్ కాంప్లెక్స్‌లోని డాక్టర్ అంబేడ్కర్ రీసోర్స్ సెంటర్‌లో 'మహిళా సాధికారత-దేశానికి ప్రగతి' అనే అంశంపై సదస్సు జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన జయలత మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపరని, అదే అనేక అనర్థాలకు దారితీస్తుందని అన్నారు. దళిత స్త్రీ శక్తి నిర్వాహకురాలు గెడ్డం ఝాన్సీ మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా మహిళా విద్యలో మార్పు వచ్చినా, ఆర్థికరంగంలో వారి పాత్ర చాలా తక్కువగా ఉన్నదని అభిప్రాయపడ్డారు. అంబేడ్కర్ విశ్వవిద్యాలయం అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ పుష్పాచక్రపాణి మాట్లాడుతూ దేశం ప్రగతి పథంలోకి వెళ్లాలంటే మహిళా సాధికారత అవసరమన్నారు. మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే చర్యలు ఏమి జరిగినా, వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పోస్కో యాక్ట్‌పై తెలుగు అనువాద పుస్తకాన్ని సభలో ఆవిష్కరించి అందరికీ అందజేశారు. సదస్సులో సైంటిస్ట్ ఉషాసీతాలక్ష్మి, ట్రాన్స్‌కో డీఈ మాణిక్యం, పద్మాకర్, శోభ, తదితరులు పాల్గొన్నారు.

జీరో కరెంట్ బిల్ కోసం మహిళ క్యూ

● సర్వర్ పనిచేయక అవస్థలు

బోయిన్‌పల్లి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఒకటైన గృహజ్యోతి పథకంను నూతనంగా ప్రవేశపెట్టిన విషయం అందరికీ తెలిసిందే. అయితే గృహజ్యోతి పథకం ముఖ్యఉద్దేశ్యం రేషన్ కార్డు కలిగి ఉండి 200 యూనిట్ల విద్యుత్‌ను వినియోగించే పరిధిలోని ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చడమే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన గృహజ్యోతి పథకం అర్హులందరికీ అందడంలేదు. కంటోన్మెంట్ బోయిన్‌పల్లి ప్రాంతంలో సగం ఇళ్లకంటే తక్కువ మందికి ఉచిత కరెంట్ మంజూరైంది. మిగతా వారు అందరూ డబ్బులు చెల్లించాల్సిందేనని విద్యుత్ శాఖ బిల్లులు జారీ చేస్తున్నది. చాలామంది వినియోగదారులకు జీరో బిల్లు రాలేదనే ఆందోళనతో జీరో కరెంట్ బిల్ కోసం బోయిన్‌పల్లి ప్రాంతంలోని విద్యుత్ శాఖ కార్యాలయానికి ప్రజలు క్యూలు కడుతున్నారు. దీంతో స్థానిక నేతల విజ్ఞప్తి మేరకు అధికారులు బోయిన్‌పల్లి కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. దీంతో మంగళవారం ఉదయం



జీరో కరెంట్ బిల్ కోసం ఏర్పాటు చేసిన కేంద్రంలో సర్వర్ పనిచేయకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మహిళలు

నుంచి జీరో కరెంట్ బిల్ కోసం దరఖాస్తు చేసుకోవడం కోసం పెద్ద సంఖ్యలో మహిళలు తరలిరావడం జరిగింది. అయితే ఇక్కడ ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్‌లో సర్వర్ పనిచేయకపోవడంతో సిబ్బంది సదరు కౌంటర్లను మూసివేసి వెళ్ళిపోయారు. దీంతో కోపోద్రేకానికి గురైన మహిళలు ఆందోళనకు దిగారు. దీనికితోడు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదిఏమైనా ప్రజలకు సరైన అవగాహన కల్పించి వారికి జీరో బిల్లుల పట్ల తగిన సూచన చేయాల్సిన బాధ్యత ఇటు అధికారులపైన, అటు ప్రజాప్రతినిధులపైన ఉంది.

ఆందోళన చెందాల్సిన అవసరంలేదు

బోయిన్‌పల్లి విద్యుత్‌శాఖ డీఈ భిక్షపతి

బోయిన్‌పల్లి విద్యుత్‌శాఖ డీఈ భిక్షపతిని దీనిపై వివరణ కోరగా ప్రజాపాలన దరఖాస్తును నింపే క్రమంలో ప్రజలు సర్వీస్ నెంబర్ సరిగ్గా పూరించకపోవడం ఒక కారణమని, అలాగే కొంతమంది దరఖాస్తును పూరించే క్రమంలో గృహజ్యోతి ఆప్షన్స్ ఎంచుకోకపోవం కూడా ఒక కారణమని తెలిపారు. అలాగే ఈ జీరో బిల్లులు రానంతమాత్రాన ఆందోళన చెందాల్సి పనిలేదని, వచ్చే నెలలో కూడా ఈ బిల్లుతో కలిపి జీరో బిల్లు వస్తుందని తెలిపారు. వచ్చే నెలకు సంబంధించిన జీరో బిల్లుల ప్రక్రియ ఈనెల 20 నుంచి మొదలు అవుతుందని, దాని కోసం వినియోగదారుడి ఫోన్‌కు వచ్చే ఓటీపీ ద్వారా ప్రక్రియ పూర్తవుతుందని, ప్రజలు వదంతులు నమ్మి ఆందోళన చెందాల్సిన అసవరం లేదని బోయిన్‌పల్లి విద్యుత్ శాఖ డీఈ బిక్షపతి తెలిపారు.



ప్యారడైజ్ చౌరస్తా నుంచి సభాస్థలం ఇంపీరియల్ గార్డెన్స్ వరకు దారిపొడవునా జెండాలు, ప్ల కార్డులతో కార్యకర్తలు

సందడిగా బీజేపీ సోషల్ మీడియా వారియర్స్ సమావేశం

బోయిన్‌పల్లి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లోని ఇంపీరియల్ గార్డెన్స్‌లో మంగళవారం బీజేపీ సోషల్ మీడియా వారియర్స్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. కొందరు బీజేపీ అభిమానులు, మోడీ అభిమానులు, అమిత్ షా అభిమానులు, ఈటల రాజేందర్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్యారడైజ్ చౌరస్తా నుండి సభాస్థలం ఇంపీరియల్ గార్డెన్స్ వరకు దారిపొడవునా జెండాలు, ప్ల కార్డులు మోడీ అమిత్ షా, ఈటల రాజేందర్‌ల ఫొటోలు పట్టుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇది గమనించిన అమిత్‌షా కాన్వాయ్‌ని నెమ్మదిగా పోనిస్తూ అందరికీ అభివాదం చేస్తూ వెళ్ళారు. దీంతో అభిమానులు జై మోడీ, జై అమిత్ షా, జై శ్రీరామ్, జై జై శ్రీరామ్ నినాదాలతో ఈ ప్రాంతం మారుమ్రోగిపోయింది.



సమావేశంలో మాట్లాడుతున్న పాలమూరు నిరుద్యోగ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రవికుమార్ తదితరులు

మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాన్ని వంశీచంద్ రెడ్డికే కేటాయించాలి

తార్నాక, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నిరుద్యోగ యువత మనోభావాలను అర్థం చేసుకుని విద్యార్థుల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేస్తున్న వంశీచంద్ రెడ్డినే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించాలని పాలమూరు నిరుద్యోగ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రవికుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం పాలమూరు నిరుద్యోగ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులు ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో సమావేశమై వంశీచంద్ రెడ్డికి ఏకగ్రీవంగా తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా చుక్క రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతి కోసం విద్యార్థి దశ నుంచే నిరంతరం పోరాటం చేస్తున్న వంశీచందర్ రెడ్డికి పార్లమెంట్ స్థానాన్ని కేటాయించినట్లయితే, నిరుద్యోగ యువకులం అందరం కలిసి కట్టుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రాఘవేంద్ర, ఓంకార్, సుధాకర్, శంకర్, నరేష్, కురుమయ్య, జానకిరామ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జీవితాన్ని సృష్టించ గల శక్తి మహిళ

● ఈటల రాజేందర్

బోయిన్‌పల్లి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మహిళ కేవలం మనిషి కాదు... అంతకంటే ఎక్కువ. ఆమె జీవితాన్ని సృష్టించగలదని, గృహిణి లేకుండా ఇల్లు నడపడం అసాధ్యం. అయినప్పటికీ మహిళ తన ప్రాముఖ్యతను నిరూపించుకోవాల్సి వస్తోంది. మహిళల పోరాటం, కృషి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని ఆరవ వార్డు సీతారాంపురంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ స్థానిక బీజేపీ నాయకుడు బానుక మల్లికార్జున్, ఆయన సతీమణి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షురాలు బానుక నర్మదల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్, కంటోన్మెంట్ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొని మహిళలతో కలిసి కేక్ కట్ చేసి వారికి



బోయిన్‌పల్లి సీతారాంపురంలో మహిళాదినోత్సవంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన వివిధ క్రీడల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరు కావడం చాలా ఆనందంగా ఉంది. మహిళామణులందరినీ ఒకేచోట కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రాబోయే రోజులలో మన దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో స్వరూప, పద్మ, అనురాధ, లక్ష్మి, రమణి, సుజాత, జయశ్రీ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మహిళా గ్రూపు అధ్యక్షురాలు స్వరూప ఆధ్వర్యంలో బస్సులో పరేడ్ మైదానానికి వెళ్తూ

సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా శక్తి సభకు సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్ నుంచి మహిళా గ్రూపు అధ్యక్షురాలు స్వరూప ఆధ్వర్యంలో మహిళలు బస్సులో పరేడ్ మైదానానికి బయల్దేరి వెళ్ళారు.

- అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి

సిద్ధార్థన్‌పై దాడి చేసిన నిందితులను శిక్షించాలి

ఓయూలో ఏబీవీపీ నాయకులు

తార్నాక, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): కేరళలోని పశు విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ విద్యార్థి నాయకుడు సిద్ధార్థన్‌పై దాడి చేసిన ఎస్ఎఫ్ఐ విద్యార్థులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ విద్యార్థి నాయకులు మంగళవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో ఎస్ఎఫ్ఐ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ విద్యార్థి నాయకులు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కేరళలోని పశు విశ్వవిద్యాలయంలో సిద్ధార్థపై ఎస్ఎఫ్ఐ విద్యార్థులు విచక్షణ రహితంగా దాడి చేయడం మూలంగానే అతడు తీవ్రగాయలపాలయ్యి మరణించడం జరిగిందని ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు బరితెగించి వర్సిటీలలో విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ హత్యా రాజకీయాలను ప్రోత్సహించడాన్ని తీవ్రంగా ఖండించారు. వర్సిటీలో జరిగిన సంఘటన పట్ల కేరళ ప్రభుత్వం వెంటనే స్పందించి సిద్ధార్థన్ హత్యకు కారణమైన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు మరొక సారి ఇటువంటి సంఘటనలు పునరావృత్తం చేస్తే, తాము కూడా భౌతిక దాడులకు దిగుతామని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థి నాయకులు శ్రీహరి, జీవన్, పృధ్వీ తేజ, రాజు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేస్తున్న ఏబీవీపీ విద్యార్థులు

మోదీ పాలనలోనే దేశ ప్రజలు సురక్షితం

● కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

పద్మారావునగర్, మార్చ్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ పాలనలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధి బోయగూడ, ఐడీహెచ్ కాలనీలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై బీఆర్ఎస్ పార్టీ నుంచి తిరిగి బీజేపీలో చేరిన అంగముత్తు శ్రీనివాస్, మెట్టుపల్లి శ్రీనివాస్, కె.కిషన్, నర్సింగరావు, మాళవికతో పాటుగా కొంత మంది యువకులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వందల కోట్ల రూపాయలు వెచ్చించి రైల్వే శాఖను అభివృద్ధి చేస్తున్నామని, పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. కరోనా కాలం నుంచి రేషన్ కార్డు కలిగిన పేదవారికి ఉచితంగా బియ్యం అందజేస్తున్నామని, మహిళలకు



కార్యక్రమంలో మాట్లాడుతున్న కిషన్ రెడ్డి

బ్యాంకుల ద్వారా లోన్లు అందజేస్తున్నామని, సర్వశిక్ష అభియాన్ ద్వారా పాఠశాలల అభివృద్ధిలో భాగంగా మధ్యాహ్న భోజనం, యూనిఫాంల పంపిణీ,పేదల ఆరోగ్య రక్షణ కోసం ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని, రాష్ట్రంలో అమలవుతున్న అనేక ప్రజా సంక్షేమ పథకాలలో కేంద్ర భాగస్వామ్యం ఉన్నదని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మత కలహాలు పూర్తిగా మాసిపోయాయని, దేశ ప్రజలు నరేంద్రమోదీ పాలనలో సురక్షితంగా, సంతోషంగా ఉన్నారని అన్నారు.

పవర్ బోర్ల ప్రారంభం

బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని చాచా నెహ్రూనగర్, బన్సీలాల్‌పేట్‌లలో 18లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పవర్ బోర్లను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సికిందరాబాద్, మహంకాళి జిల్లా అధ్యక్షులు శ్యాంసుదర్ గౌడ్, సికిందరాబాద్ పార్లమెంటు కన్వీనర్ టి.రాజశేఖర రెడ్డి, గౌతంరావు, రవీందర్ ముదిరాజ్, వై.సురేశ్ కుమార్, కే.కృష్ణ, ఈశ్వర్, వై.శ్రీనివాస్ ముదిరాజ్, సత్యనారాయణ, ఆనంద్ యాదవ్, శివరామ కృష్ణ మర్రి పురూరవరెడ్డి పాల్గొన్నారు..

మజర్‌హుస్సేన్‌కు ఇంటర్నేషనల్ పీస్ అవార్డు



అవార్డును అందుకుంటున్న మజర్ హుస్సేన్

హైదరాబాద్ సిటీ, మార్చి12 (ఆంధ్రజ్యోతి): కన్ఫెడరేషన్ ఆఫ్ వలంటరీ అసోసియేషన్(కొవ) స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు మజర్ హుస్సేన్‌కు 'మజ కౌనె ఇంటర్నేషనల్ పీస్ అవార్డు -2024'ను స్విట్జర్లాండ్‌కు చెందిన 'సెంటర్ ఫర్ సోషియో కల్చరల్ ఇంటర్నేషన్ ఎ నాట్ ఫర్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్'(సీఈఎస్‌సీఐ) మధురైలో మంగళవారం ప్రదానం చేసింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి మార్గరెట్ హ్యాజెన్‌టోబ్లర్ ప్రశంసాపత్రాన్ని అవార్డు గ్రహీతకు అందజేశారు. మూడు దశాబ్దాలుగా హింస, మతకలహాల వంటి సమస్యలకు వ్యతిరేకంగా మజర్ చేస్తోన్న సేవలకు గుర్తింపుగా ఆయన్ను ఈ అవార్డుతో సత్కరించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సీఈఎస్‌సీఐ భారత అధ్యక్షుడు, మధ్యప్రదేశ్ మాజీ చీఫ్ సెక్రెటరీ ఎస్‌సీ బెహర్‌తో పాటు పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

డాక్టర్ చిన్నారెడ్డి రైతు పక్షపాతి

● మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



చిన్నారెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న మంత్రి తుమ్మల, సంఘం నాయకులు

రాజేంద్రనగర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా నియమితులైన డాక్టర్ చిన్నారెడ్డిని మంగళవారం రాజేంద్రనగర్‌లోని జాతీయ వరి పరిశోధనా సంస్థ(ఐఐఆర్ఆర్)లో రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ నలభై సంవత్సరాలుగా రాజకీయ జీవితంలో ఉన్న చిన్నారెడ్డి రైతు పక్షపాతి అని అన్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా ఆయన ఎప్పుడూ రైతులకోసం మాట్లాడే వ్యక్తి అని గుర్తు చేశారు. గత శాసనసభ ఎన్నికలలో చిన్నారెడ్డి వనపర్తి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచి ఉంటే ఆయనే వ్యవసాయశాఖ మంత్రి అయ్యి ఉండేవారన్నారు. వ్యవసాయ రంగంపై అపూర్వ అనుభవం ఉన్న చిన్నారెడ్డి ఆలోచనలను తీసుకుని ముందుకు సాగుతానని తుమ్మల అన్నారు. ప్రభుత్వానికి పేరు వచ్చేలా వ్యవసాయశాఖ అధికారులు పనులు చేయాలని సూచించారు. అంతకుముందు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును డాక్టర్ చిన్నారెడ్డి భారీ గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ మీనాక్షీ రామన్ సుందరం, రాష్ట్ర వ్యవసాయశాఖాధికారుల సంఘం చైర్మన్ డాక్టర్ వైద్యనాథ్, అధ్యక్షుడు కృపాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ విద్యాసాగర్, రిటైర్డ్ డీన్ డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

హైదరాబాద్ సిటీ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 15, 16 తేదీల్లో నగరంలో పర్యటిస్తున్నందున ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులకు సూచించారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్రపతి నిలయంలో పోలీస్, ఆర్అండ్‌బీ, ఫైర్, ఎనర్జీ, బీఎస్ఎన్ఎల్, ఐటీ, పీఆర్అండ్ ఆర్‌డీ, కంటోన్మెంట్ అధికారులతో నిర్వహించిన కోఆర్డినేషన్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు సీఈఓ, ఆర్అండ్‌బీ ఈఈ శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ వెంకటి, ఏసీపీ వీవీఎస్ రామలింగరాజు, అగ్నిమాపక శాఖ అధికారి మధుసూదన్‌రావు, అటవీశాఖ అధికారి జ్యోతి, ఆర్డీఓ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ నిర్ణయాన్ని

ఉపసంహరించుకోవాలి



ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు

పంజాగుట్ట, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ పరికరాలను ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం యూసుఫ్‌గూడలోని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.సునీత, పి.జయలక్ష్మి మాట్లాడుతూ 24 రోజుల సమ్మె హామీలు అమలు చేయాలని, ఒకపూట బడితోపాటు మే నెలంతా టీచర్లు, హెల్పర్లకు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం నిర్వహించిన సమీక్షలో అంగన్‌వాడీల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ విధానాన్ని ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పేద ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను అవినీతిపరులని ఆరోపించడం అన్యాయమని, ఈ నిర్ణయాన్ని సీఎం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారుల నుంచి స్పష్టమైన హామీ రాకపోవడంతో మైత్రివనం సిగ్నల్ వరకు ర్యాలీ నిర్వహించి, బైఠాయించారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి.కవిత, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సునీత, శోభ, సీఐటీయూ నాయకులు ఆందోళనలో పాల్గొన్నారు.

అధిక అనస్తీషియాతో ల్యాబ్ టెక్నీషియన్ ఆత్మహత్య



రామునాయక్ (ఫైల్)

అల్వాల్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పదస్థితిలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ మృతిచెందాడు. అధికమొత్తంలో అనస్తీషియా (రోగికి ఇచ్చే మత్తుమందు) తీసుకోవడం వల్లే చనిపోయినట్టు తెలుస్తున్నది. ఈ సంఘటన మంగళవారం అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అల్వాల్ ఎస్‌హెచ్‌ఓ రాహుల్‌దేవ్ తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట్, బ్రాహ్మణపల్లికి చెందిన చత్రూనాయక్ కుమారుడు రాముకనాయక్ (27) గ్రేటర్ పరిధిలోని అల్వాల్‌లో ఉంటున్నాడు. స్థానికంగా ఓ ప్రైవేటు ఆస్పత్రిలో గత పదేళ్లుగా అనస్తీషియా ఇచ్చే డాక్టర్ వద్ద సహాయకుడిగా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి తండ్రితో మాట్లాడిన రాము నాయక్ ఆస్పత్రిలో విధులకు హాజరవుతున్నట్లు తెలిపాడు. అయితే, మంగళవారం ఉదయం ఆస్పత్రిలోని ఐసీయూలో బెడ్‌పై అనుమానాస్పదస్థితిలో మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. రాముకనాయక్ చేతికి అనస్తీషియా ఇంజక్షన్ తీసుకుంటున్న ఆధారం గల సీసీ ఫుటేజీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎక్కువ మొత్తంలో అనస్తీషియా తీసుకున్నందునే రాముకనాయక్ మరణించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

యాజమాన్యం ఒత్తిడి వల్లేనంటూ ఫిర్యాదు

ఆస్పత్రిలో పదేళ్లుగా పనిచేస్తున్న రాముకనాయక్‌కు యజమాన్యం నిత్యం నైట్ డ్యూటీలనే వేస్తూ మానసిక ఒత్తిడికి గురిచేసిందని అతని సోదరి పార్వతి ఆరోపించారు. ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ ఇవ్వాలని గత మూడేళ్లుగా కోరుతున్నా ఆస్పత్రి యాజమాన్యం ఇవ్వకుండా అతన్ని వేధించిందని ఆమె మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. నెలరోజుల క్రితం ఆస్పత్రిలోనే అనస్తీషియా డోస్ తీసుకున్నప్పటికీ యాజమాన్యం తమకు సమాచారం ఇవ్వలేదన్నారు. రాముకనాయక్ మృతికి ఆస్పత్రి యాజమాన్య వైఖరే కారణమని ఆరోపిస్తూ కుటుంబసభ్యులతో కలిసి ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.